


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 135 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | ఆదివారం 11 మే 2025 | వెల : 2-00

## నేడు మురళీనాయక్ అంత్యక్రియలు

- హాజరు కానున్న మంత్రులు
- కళ్లితండాకు చేరుకున్న భౌతికకాయం
- గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన మురళీనాయక్ వీరమరణం
- మురళీనాయక్ మృతిపట్ల పార్టీల సంతాపం
- అధికారిక, సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు



స్వర్ణసాగరం అమరావతి

పాక్ కాల్పుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళీనాయక్ అంత్యక్రియలు ఆదివారం నాడు జరగనున్నాయి. శనివారం ఆయన భౌతికకాయం కళ్లితండాకు చేరుకోనుంది. ఈ సందర్భంగా గుమ్మయ్యగారిపల్లి నుంచి భారీ ర్యాలీని నిర్వహించనున్నారు. అధికారిక, సైనిక లాంఛనాలతో ఆదివారం జరిగే అంత్యక్రియలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనిత, అనగాని సత్యప్రసాద్ హాజరు కానున్నారు. ఆయన పార్థివదేహానికి మంత్రులు - మిగతా3లో

# విరమణ ఉల్లంఘన




## కాల్పుల విరమణకు భారత్, పాక్ ఓకే.. ఒప్పందం కుదిరిన గంటల్లోనే పాక్ ఉల్లంఘన

- రాత్రంతా జరిపిన చర్చలు ఫలించాయి: ట్రంప్.. వెంటనే, పాక్ విదేశాంగ మంత్రి దార్ సమర్థన
- విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని పోస్టు.. పాక్ దిగి వచ్చింది..
- మన డీజీఎంవో అంగీకారం.. మళ్లీ రేపు.. ఇరు దేశాల డీజీఎంవోల భేటీ: విక్రమ్ మిస్రి
- సింధు నిలిపివేత, వీసా ఆంక్షలు కొనసాగుతాయి.. భారత్‌పై ఉగ్ర దాడులను యుద్ధంగా పరిగణిస్తాం
- మన షరతుల ప్రకారమే విరమణ ఉండాలన్న మోదీ..ఆ తర్వాత 4 గంటలకే పాక్ సైన్యం ఉల్లంఘన
- డ్రోన్లతో దాడి.. బీఎస్ఎఫ్ ఎస్సై వీర మరణం..పేలుళ్లు జరుగుతున్నాయి.. ఒప్పందం ఎక్కడ?: ఒమర్
- కశ్మీరు నుంచి గుజరాత్ వరకూ మళ్లీ చిమ్మ చీకట్లు పాక్ మళ్లీ కాల్పులు జరుపుతోంది.. ఖండిస్తున్నాం
- సీరియస్‌గా తీసుకుంటాం.. ప్రతిచర్య తప్పదు: మిస్రి



## మే 27నే కేరళకు నైరుతి రుతుపవనాలు

- నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందే ప్రవేశించనున్నాయి.
- జులై 8 నాటికి ఇవి దేశమంతా విస్తరిస్తాయి
- ఈ సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం




## రూ.300 కోట్లతో లక్నోలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్..

- మే 11న ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్
- స్ట్రాటజిక్ మెటీరియల్స్ టెక్నాలజీ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాన
- తమిళనాడు తర్వాత దేశంలో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేసిన రెండవ రాష్ట్రం ఉత్తరప్రదేశ్.

## దేశ రక్షణ కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాం

## ఇండియన్ ఆర్మీ

వివరాలు 2లో..



- ఇరు దేశాల యుద్ధంలో పాక్ ఆర్మీకి భారీ నష్టం వాటిల్లింది
- పాక్ తప్పుడు కథనాలు ప్రచారం చేసింది
- భారత్ ఎయిర్ బేస్ పై దాడి చేసినట్లు అసత్య ప్రచారం చేశారు
- పాక్ చెప్పినట్లు.. భారత్ ఆర్మీకి ఏమీ నష్టం జరగలేదు
- ఎల్ఓసీ దగ్గర పాక్ తీవ్రంగా నష్టపోయింది.

# నేషన్ ఫస్ట్ అందరి నినాదం కావాలి




- దేశంకోసం అంతా ఏకతాటిపైకి రావడం గొప్ప విశేషం
- ప్రపంచాన్ని పీడిస్తున్న అతిపెద్ద సమస్య ఉగ్రవాదం
- ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు మద్దతుగా ఉందాం
- భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ శుభపరిణామం
- దేశ సమగ్రతకు ప్రధాని, కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి అండగా ఉంటుంది
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్‌ఫెయిత్ కార్యక్రమానికి హాజరైన సీఎం

స్వర్ణసాగరం అమరావతి

మనం ఏ పరిస్థితుల్లో ఉన్నా నేషన్ ఫస్ట్ నినాదంతో దేశాన్ని కాపాడుకోవాల్సి ఉందని, ఏ సమస్య వచ్చినా భారతదేశంలో ఉండే ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉండాల్సిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచ శాంతిని ఉగ్రవాదం పట్టి పీడిస్తోందని, తీవ్రవాదం, ఉగ్రవాదం దేశంలో అనిశ్చిత పరిస్థితులకు, ఆర్థిక ఇబ్బందులకు కారణం - మిగతా3లో



## సరిహద్దుల్లో ఉద్రిక్తత

### కేంద్రమంత్రి బండి సంజయ్‌కు తెలుగు విద్యార్థుల లేఖ

- శ్రీనగర్ నుంచి స్వస్థలాలకు తెలుగు విద్యార్థులు
- సరిహద్దుల్లో బాంబుల మోతతో విద్యార్థుల ఆందోళన
- తమను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- వెంటనే స్పందించిన మంత్రి బండి

## జాతీయ రక్షణ నిధికి ఏపీ అసెంబ్లీ స్పీకర్ నెల వేతనం విరాళం

- సాయుధ దళాల ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణం
- దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీరజవాన్లకు సంఘీభావంగా..
- దేశభక్తి గల పౌరులందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపు





## 'ఇకపై ఉగ్ర చర్యలను యుద్ధంగానే పరిగణిస్తాం

- భారత్ హెచ్చరిక
- చర్యకు, ప్రతిచర్య గట్టిగానే ఉంటుంది.
- భవిష్యత్తులో ఉగ్రదాడులు జరిగినా.. వారికి మద్దతుగా నిలిచినా, దాన్ని యుద్ధ చర్యగానే పరిగణిస్తాం

## వారిపై చర్యలు తప్పవు



- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు
- మొదట ఒక్క కేసు కూడా రిజిస్టర్ చేయలేదు
- న్యాయస్థానాల ద్వారా పోరాటంతో నాలుగు కేసులను రిజిస్టర్ చేశారు
- మరొక కేసు రిజిస్టర్ చేయాల్సి ఉంది

# యుద్ధానికి బ్రేక్

**ఇంటర్నెట్ డెస్క్:** గత కొన్ని రోజులుగా భారత్–పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్– పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు.

శనివారం సాయంత్రం భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. "మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ,



గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారు" అని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.

ఉగ్రవాదంపై రాజీపడేది లేదు: జైశంకర్

ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడంపై భారత్, పాక్ ఈ రోజు ఓ అవగాహనకు వచ్చాయన్నారు. ఉగ్రవాదం విషయంలో మాత్రం భారత్ తన రాజీలేని వైఖరిని కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన

భారత్–పాకిస్తాన్ మధ్య ఘర్షణలు పూర్తిగా ఆగిపోవాలని కోరుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే వెల్లడించారు. ఇరు దేశాలు సంయమనం పాటించాలని కోరారు. ఇప్పటిదాకా జరిగింది చాలు, ఇకనైనా ఘర్షణలకు తెరదించాలని భారత్, పాక్‌లకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో తన వంతు సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నానని సూచించారు. భారత్, పాక్ మధ్య శాంతి కోసం తాను చేయగలిగినదంతా చేస్తానని ప్రకటించారు.

## పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించండి.. సీజ్‌ఫైర్‌పై కాంగ్రెస్

**ఢిల్లీ:** భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ప్రధాని మోదీ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీలన్నింటికి జరిగిన పరిణామాలను వివరించాలని కోరింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసింది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం గడిచిన 18 రోజులుగా జరిగిన పరిణామాలు, కలికట్టుగా తీసుకున్న నిర్ణయాలను చర్చించేందుకు సమావేశం నిర్వహించాలని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

స్వాగతిస్తున్నా: ఒమర్ అబ్దుల్లా

భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణను స్వాగతిస్తున్నట్లు జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఇదే ఒప్పందం రెండ్రోజుల ముందు జరిగి ఉంటే కొంత రక్తపాతాన్ని, కొన్ని జీవితాలను కాపాడిటనట్లయ్యేదని పేర్కొన్నారు. ఎట్టకేలకు ఇరు దేశాల మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ జనరల్స్ (%ణ+మీ%) సరిహద్దుల్లో కాల్పుల విరమణకు అంగీకరించడం స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. దాడుల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఉపశమనం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం ఉందని ఒమర్ అబ్దుల్లా అన్నారు.



# పాపం పాకిస్తాన్
## భుకంపాలు, దాడులు, బాంబులు

**ఇస్లామాబాద్ :** ఓ వైపు సరిహద్దుల్లో భారత్‌తో ఘర్షణ పెట్టుకుని ఆ మంట ఆర్పుకోవడానికి కిందా మీదా పడుతున్న పాకిస్తాన్ కు వరుస భూకంపాలు సమస్యగా మారాయి. ఇటీవలి కాలంలో నాలుగు భూకంపాలు వచ్చాయి. శనివారం తెల్లవారుజామున కూడా భూకంపం వచ్చిటన్లుగా తెలుస్తోంది. బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, గిల్గిట్–బాల్టిస్తాన్, పంజాబ్, సింధ్, పాక్ ఆక్రమిత కశ్మీర్ వంటి ప్రాంతాల్లో భూకంపాల వచ్చాయి. గత 30 రోజులలో, పాకిస్తాన్‌లో 2.0 మాగ్నిట్యూడ్‌కు పైగా 25 భూకంపాలు నమోదయ్యాయి. వీటిలో అత్యధిక తీవ్రత 5.7 మాగ్నిట్యూడ్‌తో ఏప్రిల్ 19, 2025న ఆఫ్ఘనిస్తాన్‌లోని అష్కాషమ్ సమీపంలో సంభవించింది. తాజాగా శనివారం తెల్లవారుజాము 1:44 గంటలకు పాకిస్తాన్‌లో 4.0 మాగ్నిట్యూడ్ తీవ్రతతో భూకంపం సంభవించింది. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ (ఔఊ) ప్రకారం ఈ భూ కంపం వల్ల ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం నమోదు కాలేదు ఈ భూకంపం ఎక్కువ లోతు లేనిది కావడంతో ఉపరితలంపై ఎక్కువ ప్రభావం చూపుతాయి, కానీ ఈ భూకంపం తీవ్రత సాపేక్షంగా తక్కువగా ఉండటం పెద్ద నష్టం జరగలేదని భావిస్తున్నారు. మే 5,2024.2 మాగ్నిట్యూడ్ భూకంపం, ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలోని చిత్రాల్ జిల్లా సమీపంలో, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు వద్ద సంభవించింది. ఈ భూకంపం వల్ల కూడా నష్టం నమోదు కాలేదు, కానీ స్థానికులు భయాందోళనకు గురయ్యారు. గత 25 సంవత్సరాలలో, పాకిస్తాన్‌లో సగటున సంవత్సరానికి 314 భూకంపాలు నమోదవుతున్నాయి, వీటిలో 4.0 మాగ్నిట్యూడ్‌కు పైగా 172,5.0మాగ్నిట్యూడ్‌కు పైగా 11.8 భూకంపాలు ఉన్నాయి. 7.0 మాగ్నిట్యూడ్‌కు పైగా భూకంపాలు సగటున ప్రతి 7.8 సంవత్సరాలకు ఒకసారి సంభవిస్తాయి. 2005లో సంభవించిన 7.6 మాగ్నిట్యూడ్ భూకంపం 74,000 మంది మరణాలకు కారణమైంది, ఇది అత్యంత వినాశకరమైన భూకంపాలలో ఒకటి. 1945లో 8.1 మాగ్నిట్యూడ్ భూకంపం తుర్బత్ సమీపంలో సంభవించింది, ఇది 1900 నుండి అత్యంత తీవ్రమైనది. తాజా భూకంపం తీవ్రత తక్కువగా ఉన్నప్పటికీ, పాకిస్తాన్‌లోని భూకంప ప్రమాదం ఎప్పటికీ ఉంటుంది.



లోతులేని భూకంపాలు తరచూ ఆఫ్టర్‌షాక్‌లకు దారితీస్తాయి. అయితే ఈ భూప్రకంపనలను కొంత మంది భారత్ చేసిన దాడులే కారణం అని చెబుతున్నారు కానీ ఎలాంటి ఆధారాలు లేవు.

**పాకిస్తాన్ ను ఆడేసకుంటున్న ఎంపీలు, ప్రజలు**

పాకిస్తాన్ ప్రభుత్వంపై అక్కడి ప్రజల్లోనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. పార్లమెంట్ ఎంపీలు ప్రభుత్వాన్ని చెడుగుడు ఆడుకుంటున్నారు. తాజాగా మహిళా ఎంపీ జరీన్ రియాజ్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆమె పాకిస్తాన్ పార్లమెంట్‌లో జరిగిన చర్చలో ఖ్వాజా ఆసిఫ్ చేతకాని తనాన్ని ప్రశ్నించారు. ప్రధానంగా భారత్–పాకిస్తాన్ మధ్య ఇటీవలి ఉద్రిక్తతలు, ముఖ్యంగా పహల్గాం దాడి , "ఆపరేషన్ సింధూర్" సందర్భంలో పాకిస్తాన్ రక్షణ వైఫల్యాలపై ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. జరీన్ రియాజ్ తన ప్రసంగంలో తీవ్రమైన స్వరంతో కఠిన సత్యాలు చెప్పారని సోషల్ మీడియాలో ప్రశంసలువస్తున్నాయి. పాకిస్తాన్ సైనిక సామర్థ్యం భారత్‌తో పోలిస్తే బలహీనంగా ఉందని, దీర్ఘకాల యుద్ధంలో పాకిస్తాన్‌కు విజయావకాశాలు తక్కువని ఆమె స్పష్టం చేశారు. పాకిస్తాన్ సైన్యం బలహీనతలు, ఆర్థిక అస్థిరత, మరియు బలూచిస్తాన్ వంటి అంతర్గత సమస్యలను ఆమె లేవనెత్తినట్లు తెలుస్తోంది. ఈ విషయాలు పాకిస్తాన్ పార్లమెంట్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. విపక్ష పార్టీలకు చెందిన వారు పాకిస్తాన్ ప్రధానిని తప్పు పట్టడానికి ఏ మాత్రం వెనుకాడటం లేదు. షహబాజ్ షరీఫ్.. మోదీపేరు ఎత్తడానికి భయపడుతున్నారని మండిపడుతున్నారు. పిరికి ప్రధాని అని విమర్శలు గుప్పిస్తున్నారు. మాజీ సైనికాధికారి అయిన ఎంపీ.. పాకిస్తాన్ ను దేవడే కాపాడాలని కన్నీళ్లు పెట్టుకున్న దృశ్యాలు ఇప్పటికే వైరల్ అయ్యాయి. ఓ వైపు ప్రభుత్వం సమర్థంగా వ్యవహరించలేకపోతోంది. ఉగ్రవాదులకు మద్దతుగా లేమని కూడా చెప్పలేకపోతున్నారు. ఈ క్రమంలో పార్లమెంట్ ప్రభుత్వ పరువు తీస్తున్నారు విపక్ష ఎంపీలు. సమాధానం చెప్పలేకపోతోంది అక్కడి ప్రభుత్వం.

## 'ఇకపై ఉగ్ర చర్యలను యుద్ధంగానే పరిగణిస్తాం'

భారత్ – పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. దేశంలో ఎప్పుడైనా (భవిష్యత్తులో) ఉగ్రదాడులు జరిగినా.. వారికి మద్దతుగా నిలిచినా, దాన్ని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత ప్రభుత్వం ప్రకటించింది. చర్యకు, ప్రతిచర్య గట్టిగానే ఉంటుందని హెచ్చరించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని తన నివాసంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ సిబ్బంది చీఫ్, త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి భద్రతా సమావేశానికి అధ్యక్షత వహించిన కొద్దిసేపటికే ఈ ప్రకటన వెలువడింది. కాగా తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూనే ఉన్నారు. పాకిస్తాన్ 26 భారత స్థావరాలపై దాడి చేసినందుకు ప్రతిస్పందనగా శనివారం తెల్లవారుజామున పాకిస్తాన్‌లోని నాలుగు వైమానిక స్థావరాలపై భారతదేశం దాడులు చేసిన తరువాత ఈ సమావేశం జరిగింది. భారత్.. పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య జరుగుతున్న పరిణామాల గురించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియాకు వివరించారు.



### దేశ రక్షణ కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాం



**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్తాన్ ల మధ్య కాల్పుల విరమణకు అంగీకారం కుదిరింది. శనివారం సాయంత్రం ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్వీట్ చేశారు. అనంతరం దీన్ని భారత కూడా ధృవీకరించడంతో ఇరు దేశాలు యుద్ధానికి ముగింపు దొరికింది. అనంతరం ఇండియన్ ఆర్మీ.. ప్రెస్ మీట్ నిర్వహించింది. ' దేశ రక్షణ కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాం. ఇరు దేశాల యుద్ధంలో పాక్ ఆర్మీకి భారీ నష్టం వాటిల్లింది. పాక్ తప్పుడు కథనాలు ప్రచారం చేసింది. భారత్ ఎయిర్ బేస్ పై దాడి చేసినట్లు అసత్య ప్రచారం చేశారు. పాక్ చెప్పినట్లు.. భారత్ ఆర్మీకి ఏమీ నష్టం జరగలేదు. భారత సైన్యం.. పాక్ ఆర్మీ బేస్ లను ధ్వంసం చేసింది. భారత్ పై కవ్వింపు చర్యలకు దిగి, పాక్ తీవ్రంగా నష్టపోయింది. ఎల్‌ఓసీ దగ్గర పాక్ తీవ్రంగా నష్టపోయింది. బారత్, పాక్ ల మధ్య ఒప్పందం కుదిరింది.

**భారత్–పాక్‌ల మధ్య కాల్పుల విరమణ**

భారత్–పాకిస్తాన్‌లు కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అధికారికంగా పేర్కొన్నారు. సాయంత్రం(శనివారం, మే10) 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమలులోకి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ రోజు మధ్యాహ్నం 3.35 గంటలకు పాక్ %ణ+మీ%.. భారత్ %ణ+మీ%కు ఫోన్ చేసి కాల్పులు విమరణ చేయాలని కోరినట్లు మిస్రీ పేర్కొన్నారు. పాకిస్తాన్ అభ్యర్థనతో.. భారత్ కాల్పుల విరమణకు అంగీకరించినట్లు చెప్పారు. కాగా ఎల్లుండి (సోమవారం, మే 12) మధ్యాహ్నం 12 గంటలకు ఇరుదేశాల మిలటరీ జనరల్స్ మధ్య చర్చలు జరుగుతాయని ప్రకటించారు.

### మే 27నే కేరళకు నైరుతి రుతుపవనాలు



**ఢిల్లీ:** ఈసారి దేశంలోకి నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందే ప్రవేశించనున్నాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించడం ద్వారా దేశమంతటా వర్షాలు మొదలవుతాయి. జులై 8 నాటికి ఇవి దేశమంతా విస్తరిస్తాయి. మళ్లీ వాయవ్య భారతం నుంచి సెప్టెంబరు 17తో రుతుపవనాల ఉపసంహరణ మొదలై అక్టోబరు 15 నాటికి ముగుస్తుంది. ప్రస్తుతం ఇవి జూన్ 1 కంటే ముందుగా మే 27న కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం ప్రకటించింది. గతేడాది మే 30న రాగా.. 2023 జూన్ 8న, 2022 మే 29న దేశంలోకి ప్రవేశించాయి. ఈ సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే ఎల్‌నినో పరిస్థితుల అవకాశాన్ని సైతం తోసిపుచ్చింది. మన దేశంలో 52% నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి, దేశ జీడీపీకి 18.2 శాతం తోడ్పాటుకు ఇది ఎంతో ముఖ్యం.

### రూ.300 కోట్లతో లక్నోలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్




**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్, ఇతర రక్షణ ప్రాజెక్టులు ఆదివారం ప్రారంభం కానున్నాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా వీటిని ప్రారంభిస్తారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.300 కోట్ల వ్యయంతో సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్‌ను నిర్మించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ మే 11న ఢిల్లీ నుంచి వర్చువల్‌గా దీనిని ప్రారంభిస్తారు. అలాగే ఏరోస్పేస్, రక్షణ రంగాలకు పదార్థాలను ఉత్పత్తి చేసే టైటానియం, సూపర్ అల్లాయ్స్ మెటీరియల్స్ ప్లాంట్ (స్ట్రాటజిక్ మెటీరియల్స్ టెక్నాలజీ కాంప్లెక్స్) నిర్మాణానికి శంకుస్థాన చేస్తారు. ఈ కాంప్లెక్స్‌లో డిఫెన్స్ టెస్టింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సిస్టమ్ (డీటీఐఎస్)ను కూడా అభివృద్ధి చేస్తారు. కాగా, 2021 డిసెంబర్‌లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం 80 ఎకరాల భూమిని ఉచితంగా ఇవ్వడమేగాక నిర్మాణ పురోగతిని నిశితంగా పరిశీలించిందని ఉత్తరప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌వేస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏసీఈవో శ్రీహరి ప్రతాప్ షాహి తెలిపారు. కేవలం 3.5 సంవత్సరాలలోపు ఈ ప్రాజెక్ట్ పూర్తైందని చెప్పారు. లక్నో నోడ్ ఇతర రక్షణ పరికరాలను కూడా ఉత్పత్తి చేస్తుందని, నగరంతోపాటు రాష్ట్రానికి రక్షణ రంగంలో కొత్త గుర్తింపును ఇస్తుందని అన్నారు. మరోవైపు తమిళనాడు తర్వాత దేశంలో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేసిన రెండవ రాష్ట్రం ఉత్తరప్రదేశ్.

# నేషన్ ఫస్ట్ అందరి నినాదం కావాలి

-మొదటిపేజీ తరువాయి

అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో రాజ్ భవన్‌లో శనివారం గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ ఫెయిత్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.



**పహల్గాంలో మారణకాండ సృష్టించారు**

పహల్గాంలో ఉగ్రవాదులు మారణకాండ సృష్టించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇది పర్యాటకులపై జరిగిన దాడి కాదు... దేశ శాంతి సుస్థిరతను దెబ్బతీసే అంశం. మనందరం కులమతాలకు అతీతంగా ముక్తకంఠంతో ఉగ్రదాడిని ఖండించాం. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల బాధను ఎవరూ తీర్చలేరు. ఉగ్రవాదుల కాల్పుల్లో మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు పర్యాటకులు చనిపోయారు. మన దేశం ఉగ్రవాదంపై పోరాడుతోంది. పహల్గాం కాల్పుల తర్వాత సరిహద్దుల్లో ఐదారు రోజులుగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఈ సమయంలో మన త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయి. ఈ పోరాటంలో కొందరు సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారు. యుద్ధంలో మన రాష్ట్రానికి చెందిన వీర సైనికుడు మురళీ నాయక్ ప్రాణాలు వదిలారు. 25 ఏళ్ల వయసులో దేశ రక్షణ కోసం ప్రాణాలు వదిలారు. తన దేహంపై జాతీయ జెండా కప్పుకుని చనిపోతానని చెప్పి వీరోచితంగా పాకిస్తాన్‌తో పోరాడి మురళీనాయక్ చనిపోయారు.


**ప్రజల్ని బాధపెట్టే ఉగ్రవాదాన్ని ఉపేక్షించం**

ఇతర దేశాలను దెబ్బతీసే ఆలోచన భారతదేశం చేయదు. మనదేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే ఎవరైనా మనమీదకు వస్తే గట్టిగా సమాధానమిస్తాం. ప్రజల్ని బాధపెట్టే తీవ్రవాదం, ఉగ్రవాదాన్ని ఎప్పటికీ ఉపేక్షించం. దేశంలోని ప్రతి కులం, ప్రాంతం, మతం దేశంకోసం పని చేస్తామని చెప్పాయి. ప్రజాస్వామ్యంలో విభేధాలు ఉండొచ్చు, అభిప్రాయలు, సిద్ధాంతాలను ఏకీభవించకపోవచ్చు. కానీ రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం ఎప్పుడూ వెనకడుగు వేసిన సందర్భాలు లేవు. మత విద్వేషాలు లేని రాష్ట్రం ఏపీ. అందుకే ఇక్కడ అన్ని మతాల ప్రతినిధులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. దేశ రక్షణలో ప్రాణాలు పొగొట్టుకున్న సైనికుల త్యాగాన్ని మనం గుర్తు చేసుకుని సంఘీభావంగా ఉండాలి. భారతదేశం చేసే పోరాటానికి సంఘీభావాన్ని తెలియజేయాలి. సరిహద్దు రాష్ట్రాల్లోని ప్రజలు ఐదారు రోజుల బాంబుల మోతతో ఇబ్బందులు పడ్డారు. చదువుకునే విద్యార్థులు స్వరాష్ట్రాలకు తిరిగొచ్చారు.

**కాల్పుల విరమణ శుభపరిణామం**

శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు భారత్–పాక్ దేశాల ఆర్మీ చీఫ్‌లు మాట్లాడుకుని కాల్పుల విరమణ చేయాలని నిర్ణయించారు. ఈ పిలుపు కూడా ముందు పాకిస్తాన్ నుంచి రావడంతోనే భారత్ అంగీకరించింది. మన దేశానికి యుద్ధం చేయాలనే ఆలోచన లేదు. కానీ ఉగ్రవాదం, తీవ్రవాదంపై రాజీలేని పోరాటం చేస్తామని కేంద్రం తెలిపింది. రెండు దేశాల ప్రతినిధులు 12వ తేదీన సమీక్ష చేసుకుంటామని ప్రకటించాయి. యుద్ధంలో నష్టపోయిన వారందరికీ సంతాపం తెలుపుతూ తీర్మానం చేద్దాం. దేశ సమగ్రతకు ప్రధాని, కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి, ఏపీ ప్రజలు అండగా ఉంటారు' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# విరమణ ఉల్లంఘన



**న్యూఢిల్లీ**

కొన్ని గంటల్లోనే.. పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. శ్రీనగర్‌లో భారీ పేలుళ్లు వినిపిస్తున్నాయి. ఉధంపూర్, బారాముల్లా, ఆర్ఎస్ పుర తదితర సెక్టార్లలోని భారత సైనిక పోస్టులపై పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది! శ్రీనగర్, పఠాన్‌కోట్, జైసల్మేర్, ఉధంపూర్, బార్మర్ తదితర ప్రాంతాల్లో యథావిధిగా చిమ్మ చీకట్లు నెలకొన్నాయి! పంజాబ్ గురుద్వారా సమీపంలో పేలుళ్లు! ఆర్ఎస్ పురలో పాక్ కాల్పులకు బీఎస్ఎఫ్ ఎస్సై ఇంతియాజ్ వీర మరణం పొందారు. పాక్ నిరంతరాయంగా ప్రయోగిస్తున్న డ్రోన్లను భారత్ అడ్డుకుని పేల్చేస్తుండడంతో ఇరు దేశాల సరిహద్దుల్లోని వివిధ ప్రాంతాల్లో భారీ పేలుళ్లు సంభవిస్తున్నాయి. అక్కడి ప్రజల సంతోషం కొన్ని గంటలపాటు కూడా నిలవలేదు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందన్న ఊరట వారికి దక్కలేదు. నిజానికి, మూడు రోజులపాటు భారత్, పాకిస్థాన్ మధ్య కొనసాగిన ఉద్రిక్తతలకు శనివారం సాయంత్రం తాత్కాలికంగా తెరపడింది. రాత్రంతా చర్చలు జరిపామని, ఇరు దేశాలూ తక్షణ, పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్టు పెట్టారు. ఆ తర్వాత కొద్ది సేపటికే పాకిస్థాన్ విదేశాంగ మంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈషాక్ దార్ స్పందించారు. తక్షణమే కాల్పుల విరమణకు భారత్, పాకిస్థాన్ అంగీకరించాయని ప్రకటించారు. తన సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీ పడకుండా ఈ ప్రాంతంలో శాంతి, భద్రతలు కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తుందని కూడా తన ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టుకున్నారు. ఆ తర్వాత కొద్ది సేపటికే అంటే శనివారం సాయంత్రం ఆరు గంటలకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఎప్పట్లాగే విలేకరుల ముందుకు వచ్చారు. "పాకిస్థాన్ దిగి వచ్చింది. ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) మధ్యాహ్నం 3.30 గంటలకు భారత డీజీఎంవోతో చర్చలు జరిపారు. పూర్తిస్థాయిలో కాల్పులతోపాటు భూమ్మీద, ఆకాశంలోనూ, సముద్రంలోనూ సైనిక చర్యలను సాయంత్రం ఐదు గంటల నుంచి నిలిపివేయాలని ఇద్దరూ నిర్ణయించారు" అని ప్రకటించారు.

ఈ ఒప్పందం అమలుకు చర్యలు తీసుకోవాలని ఇరు వర్గాలకూ సూచించామని, డీజీఎంవోలు ఇద్దరి మధ్య ఈనెల 12వ తేదీన మళ్లీ చర్చలు జరుగుతాయని తెలిపారు. తొలుత, పాకిస్థాన్ డీజీఎంవో చొరవ చూపారని, మధ్యాహ్నం 3.35 గంటలకు ఆయనే ఫోన్ చేశారని, ఆ తర్వాత చర్చలు జరిగి ఒప్పందం కుదిరిందని వివరించారు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ కూడా ప్రకటించారు. "కాల్పులు, సైనిక చర్య నిలిపివేతకు భారత్, పాకిస్థాన్ ఓ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దాని నిర్మూలనకు భారత్ ఎప్పటికీ కట్టుబడి ఉంటుంది" అని ప్రకటించారు. అయితే, కాల్పుల నిలిపివేతకు భారత్, పాక్ నేరుగానే కసరత్తు చేశాయని, అమెరికా మధ్యవర్తిత్వం తర్వాతే ప్రకటన వచ్చిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ స్వాగతించారు. అన్ని రకాల రవాణాకు తమ గగనతలాన్ని తెరుస్తున్నట్లు ఆ తర్వాత పాకిస్థాన్ కూడా ప్రకటించింది. అన్ని విమానాశ్రయాల్లోనూ సాధారణ కార్యకలాపాలు అందుబాటులోకి వచ్చాయని పాకిస్థాన్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ ప్రకటించింది.

**యథావిధిగానే సింధు జలాల నిలిపివేత**

కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ సింధు జలాల నిలిపివేత నిర్ణయం యథావిధిగానే కొనసాగుతుందని భారత విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి. వీసా ఆంక్షలను కూడా ఉపసంహరించేది లేదని తేల్చి చెప్పాయి. ఎటువంటి షరతులూ లేకుండానే కాల్పుల విరమణకు అంగీకరించామని చెబుతూనే.. సరిహద్దు ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ అంతం చేసే వరకూ సింధు జల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని వివరించాయి. దీనికితోడు, భారతదేశంలో ఎక్కడైనా ఉగ్రవాద ఘటన జరిగితే.. దానిని తమ దేశంపై యుద్ధ చర్యగానే భావిస్తామని చెబుతూ కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించినట్లు ఆ వర్గాలు వివరించాయి. అంతేనా.. మనం విధించే షరతుల ఆధారంగానే కాల్పుల విరమణ ఒప్పందం ఉండాలని ఎన్ఎస్ఏ అజిత్ దోభాల్, విదేశాంగ మంత్రి జైశంకర్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

**4గంటల్లోనే..**

ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగి నాలుగు గంటలు కూడా కాకుండానే పాకిస్థాన్ సైన్యం దానిని ఉల్లంఘించింది. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి కాల్పులు జరిపింది. ఆర్ఎస్ పుర సెక్టార్లో జరిపిన కాల్పుల్లో బీఎస్ఎఫ్ ఎస్సై మహ్మద్ ఇంతియాజ్ వీర మరణం పొందారు. సరిహద్దు అవతలి నుంచి వచ్చిన గుళ్ల వర్షానికి మరో ఏడుగురు గాయపడ్డారని బీఎస్ఎఫ్ అధికారి ఒకరు తెలిపారు. జమ్ము కశ్మీర్, శ్రీనగర్ తదితర ప్రాంతాల్లో భారీగా పేలుళ్లు వినిపించాయి. సైరన్లు వినిపించాయి. చిమ్మ చీకట్లు అలముకున్నాయి. ప్రజల్లో ఎప్పట్లాగే భయాందోళనలు నెలకొన్నాయి. బారాముల్లా, బందిపొరా తదితర జిల్లాల్లోనూ

సాయంత్రం దాదాపు ఐదు గంటలు! భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణపై తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన! ఆ తర్వాత పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఈషాక్ దార్ సమర్థన! సాయంత్రం ఆరు గంటలకు విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి నిర్ధారణ! సాయంత్రం ఐదు గంటల నుంచే ఇరు దేశాల మధ్య పూర్తిస్థాయి కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిందని ప్రకటన! యుద్ధం నిలిచినందుకు ఇరు దేశాల ప్రజల్లోనూ ఓ ఊరట! ఇప్పటికైనా ప్రశాంతత నెలకొంటుందనే ఓ ఆశాభావం!

- రాత్రి 9 గంటలు! మోసమే జీవన వేదంగా భావించే పాకిస్థాన్ తన వక్ర బుద్ధిని మరోసారి ప్రదర్శించింది! ఒప్పందం కుదిరి నాలుగు గంటలు కూడా కాకుండానే కాల్పుల విరమణను యథేచ్ఛగా ఉల్లంఘించింది! భారత్, పాక్ సరిహద్దు వెంబడి పెద్దసంఖ్యలో డ్రోన్లను ప్రయోగించింది! మన సైనిక పోస్టులపై పెద్దఎత్తున కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో ఆర్ఎస్ పురలో బీఎస్ఎఫ్ ఎస్సై ఒకరు వీర మరణం కూడా పొందారు!
- మరి.. ఇప్పుడు కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నట్లా? లేనట్లా? పాక్ దిగొచ్చిందా!? పాకిస్థాన్ నమ్మక ద్రోహంపై భారత్ ఏం చేయనుంది!? భారతీయు లందరి లోనూ ఇదిప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న!!

ఇదే పరిస్థితి నెలకొంది. "ఎక్కడా కాల్పుల విరమణ అమలు జరగడం లేదు. శ్రీనగర్ మధ్యలో ఎయిర్ డిఫెన్స్ యూనిట్లు ఇప్పుడే తెరుచుకున్నాయి. ఇంకెక్కడి కాల్పుల ఉల్లంఘన!? శ్రీనగర్ అంతటా భారీ పేలుళ్లు వినిస్తుంటే!?" అని ఎక్స్‌లో జమ్ము కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పోస్టు చేశారు. ఇక, జమ్ము కశ్మీరు వ్యాప్తంగా పెద్దఎత్తున డ్రోన్లు కూడా ఎగిరాయి. భారత బలగాలు వాటిని అడ్డుకుని కూల్చేశాయి. ఇక, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్, జైసల్మేర్ తదితర ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యగా లైట్లు ఆర్పేయాలని ప్రజలకు సూచించారు. అలాగే, ఉధంపూర్, బార్మర్, పఠాన్‌కోట్, జైసల్మేర్ తదితర ప్రాంతాల్లోనూ పేలుళ్లు వినిపించాయి. అక్కడ కూడా లైట్లు నిలిపివేయడంతో చిమ్మ చీకట్లు నెలకొన్నాయి. అమృత్‌సర్‌లోని ఖాతా కంటోన్మెంట్ పరిధిలో దూసుకొచ్చిన డ్రోన్లను భారత సైన్యం కూల్చేసిందని, పాకిస్థాన్ యధేచ్ఛగా ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఇండియన్ ఆర్మీ ఓ ప్రకటనలో తెలిపింది. ద్వైపాక్షిక ఒప్పందాన్ని ఉల్లంఘించి పాకిస్థాన్ కాల్పులు జరుపుతోందని ప్రభుత్వ వర్గాలు ఆరోపించాయి.

**ఉల్లంఘిస్తే.. ప్రతి చర్య తప్పదు: మిస్రీ**

కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే గట్టి ప్రతి చర్య తప్పదని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి పాకిస్థాన్‌ను హెచ్చరించారు. ఒప్పందం కుదిరిన తర్వాత కూడా కాల్పులు జరపడం, డ్రోన్లతో దాడి చేయడాన్ని ఖండించారు. ఈ అంశాన్ని 'చాలా చాలా సీరియస్'గా తీసుకుంటామని స్పష్టం చేశారు. కాల్పుల విరమణ.. ఆ తర్వాత ఉల్లంఘనలపై తీవ్రస్థాయిలో ఆందోళనల తర్వాత శనివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఆయన మరోసారి విలేకరుల ముందుకు వచ్చారు. " కొన్ని గంటలుగా కాల్పుల విరమణ ఉల్లంఘనలు మళ్లీ మళ్లీ జరిగాయి. ఇటువంటి ఉల్లంఘనలకు తగిన, సరైన రీతిలో స్పందించే అధికారాలను భద్రతా బలగాలకు ఇచ్చాం. వీటిని చాలా సీరియ్‌సగా తీసుకుంటాం. తగిన చర్యలు తీసుకోవాలని పాకిస్థాన్‌ను కోరాం" అని మిస్రి తెలిపారు.

## వారిపై చర్యలు తప్పవు



**గుంటూరు:** తన వ్యక్తిగత జీవితం, వైఎస్సార్‌సీపీ శ్రేణులపై కిరాక్ ఆర్పీ, సీమరాజు సోషల్ మీడియాలో పెడుతున్నారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. వాటిపై పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు తనపై కూడా చేసిన సోషల్ మీడియాలో పోస్టులపై ఫిర్యాదులు చేశాను. మొదట ఒక్క కేసు కూడా రిజిస్టర్ చేయలేదు.. న్యాయస్థానాల ద్వారా పోరాటంతో నాలుగు కేసులను రిజిస్టర్ చేశారు. మరొక కేసు రిజిస్టర్ చేయాల్సి ఉంది" అని అంబటి పేర్కొన్నారు. "ఈ నెల 18వ తేదీన ఆ కేసుపై స్వయంగా నేనే హైకోర్టులో వాదనలు వినిపించనున్నాను. పోలీసులు రాజకీయ ఒత్తిడితో అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారు. మహిళలను ఉదయం ఆరు లోపు అదుపులోకి తీసుకోకూడదని చట్టం చెబుతోంది. కానీ రాజకీయ ఒత్తిడికి గురై పోలీసులు అక్రమ అరెస్టులు చేస్తున్నారు. చట్టాన్ని అతిక్రమించిన అధికారులపై రానున్న రోజుల్లో చర్యలు తప్పవు. కాంతేరులో దళిత ఆడబిడ్డను బలవంతంగా లాక్కెళ్లారు. బట్టలు మార్చుకునేందుకు కూడా అవకాశం ఇవ్వకపోవడం దుర్మార్గం. "గుంటూరు సీఐడి కార్యాలయానికి రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి వస్తే.. ఖాళీగా ఉన్న కుర్చీల్లో కూర్చుంటే వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పోలీసులు రాచ మర్యాదలు అంటూ ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల్లో ప్రచురించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సైన్యం తగ్గడం లేదు.. మరింతగా పెరుగుతుంది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి వస్తుంది" అని అంబటి రాంబాబు చెప్పారు.

## జాతీయ రక్షణ నిధికి ఏపీ అసెంబ్లీ స్పీకర్ నెల వేతనం విరాళం

**అమరావతి:** ఉగ్రవాద నిర్మూలనలో సాయుధ దళాల ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీరజవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల వేతనం (రూ.2,17,000) జాతీయ రక్షణ నిధి(నేషనల్ డిఫెన్స్ ఫండ్)కు విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. దేశభక్తి గల పౌరులందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. డిఫెన్స్ ఫండ్‌కు తన ఒక నెల వేతనాన్ని ఆన్‌లైన్ ద్వారా అందించారు

## నేడు మురళీనాయక్ అంత్యక్రియలు

-మొదటిపేజీ తరువాయి

నివాళులర్పించి మురళీ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు.

మరోవైపు మహారాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సమంత్ శనివారం ఉదయం కళ్లితండాకు చేరుకొని మురళీనాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ క్రమంలోనే ఉప ముఖ్యమంత్రి ఏక్?నాథ్? శిందే మురళీ నాయక్ తల్లిదండ్రులతో ఫోన్?లో మాట్లాడి వారిని ఓదార్చారు. వీర జవాన్ కుటుంబ సభ్యులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

మరోవైపు శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని ఊరివాకిలి ఆంజనేయస్వామి దేవాలయంలో బీజేపీ ఆధ్వర్యంలో భారత సైనికుల క్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యుద్ధంలో అమరులైన సైనికులకు శాంతి కలగాలని ప్రార్థించారు. అనంతరం భారత్ మాతాకీ జై, మురళీనాయక్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.

వీర జవాన్ మురళీ నాయక్ నివాళి కార్యక్రమాన్ని జనసేన పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పాకిస్థాన్ అన్యాయంగా భారత్?పై దాడులు చేస్తుందని జనసేన నేతలు మండిపడ్డారు. ఈ దాడుల్లో మురళీనాయక్ మరణించడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా పాక్?కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భారత సైనికులకు మద్దతుగా కర్నూలులో ప్రైవేట్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నగరంలోని వివేకానంద కూడలి నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ఉపాధ్యాయులు, విద్యా సంస్థల అధినేతలు పాకిస్థాన్?కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి యుద్ధంలో మరణించిన వీర జవాన్ మురళీనాయక్ చిత్రపటానికి నివాళులర్పించారు.

## ఆచితూచి దెబ్బ..

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏం చేసినా చేతికి మట్టి అంటకుండా చేసుకుంటారు. ప్రత్యర్థికి సానుభూతి కంటే తనపై వ్యతిరేకత రాకుండా చూసుకోవడంలో చంద్రబాబును మించిన వారు లేరు. జగన్ తరహాలో దూకుడుగా వ్యవహరించరు. అందుకే జగన్ అరెస్ట్ చేయాలని టీడీపీ సోషల్ మీడియాలో హోరెత్తిపోతున్నప్పటికీ తాను మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరిస్తూ కార్యకర్తలకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో తనను యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో వేసిన జగన్ ను క్షమించి చంద్రబాబు వదిలేస్తారని అనుకోవడం కూడా అవివేకమే అవుతుందిఅయితే రాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చేసినా, ఏ కేసు నమోదు చేసినా అది జగన్ కు ప్లస్ గా మారి వచ్చే ఎన్నికల్లో తమకు నష్టం చేకూరుస్తుందని నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. అందుకే రాష్ట్ర పరిధిలో కాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నట్లే కనపడుతుంది. జగన్ కు ప్రధానంగా మద్యం కుంభకోణం మెడకు చుట్టుకునేలా ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. ఈ టీం మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారులను ఇప్పటికే అరెస్ట్ చేసింది. రాజ్ కసిరెడ్డితో పాటు చాణక్య, దిలీప్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అయితే తాజాగా ఈ మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఎంటర్ కావడమే ఇప్పుడు ట్విస్ట్కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడీ మద్యం కుంభకోణానికి సంబంధించిన వివరాలను అందించాలని స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను కోరినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల రూపాయలు చేతులు మారాయని, మనీలాండరింగ్ కూడా పెద్దయెత్తున జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ విచారణకు సిద్ధమయింది. అంటే ఒక రకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి జగన్ కు స్పష్టమైన సంకేతాలు అందినట్లే అనుకోవాలి. మనీలాండ్ రింగ్ చట్టకింద ఈకేసును టేకప్ చేసిన ఈడీ కేసు నమోదు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈడీ ఊరికే వచ్చి విచారణ చేస్తుందని అనుకోవడానికి వీలులేదు. దీని వెనక చంద్రబాబు నాయుడు ఉన్నారని వైసీపీ నేతలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్నారు.ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రాజ్ కసిరెడ్డి తో పాటు వైసీపీ పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితో పాటు మరికొందరిని ఈడీ నిందితులుగా చేర్చడంతో ఇది జగన్ ను కూడా ఇరికించడానికి ముందస్తు ట్రయల్ అని ఈ కేసు తెలిసిన వారు అంటున్నారు. అయితే జగన్ మానసికంగా సిద్ధమయినప్పటికీ కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ తో పాటు సీబీఐ కూడా ఈ కేసులో ఎంటర్ అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. అదే జరిగితే జగన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థలు విచారించే అవకాశాలు కూడా లేకపోలేదని పలువురు న్యాయనిపుణులు చెబుతున్నారు. అదే జరిగితే చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడలో సక్సెస్ అయినట్లేనని రాజకీయంగా కూడా కామెంట్స్ వినపడుతున్నాయి.

# శ్రీసిటీలో అలరించిన 'ఆత్రేయ గీతామృతం'

శ్రీసిటీ,స్వర్ణ సాగరం మే 10, 2025:

శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక బిజినెస్ సెంటర్ లో శనివారం నిర్వహించిన 'ఆత్రేయ గీతామృతం' కార్యక్రమం శ్రోతలను ఎంతగానో అలరించింది. మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య విస్తాలి శంకరరావు వక్తగా విచ్చేసి, ఆత్రేయ గారి సినీ గీతాలు, అందులోని అర్థవంతమైన సాహిత్యం, మాధుర్యం, ప్రాముఖ్యత గురించి చక్కగా వివరించారు.శంకరరావు ప్రసంగిస్తూ.. ' సినీ సాహిత్యంలో ఓ విశిష్ట మైలురాయి ఆత్రేయ గీతాలు. మనస్సును హత్తుకునే గీతాలతో మనస్సు కవిగా ఆయన గుర్తింపు పొందారు. మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు కూడా చెప్పలేని రీతిలో మనస్సు గురించి ఎంతో విశ్లేషణాత్మకంగా ఆయన తన సాహిత్యం ద్వారా చెప్పారు. ప్రజా కవులుగా కిర్తించబడ్డ కొద్దిమంది సినీ కవుల్లో ఆత్రేయ ఒకరు. ప్రజలు మాట్లాడుకునే సరళమైన భాషలో ఆయన రచనలు సామాన్య జనం గుండె లోతులకు వెళ్లి, వారిని రంజింపచేశాయి. ఆయన పాటల్లో సామాజిక స్పృహ, ఆదర్శ భావాలు కనిపిస్తాయి. మానవ సంబంధాలు, మానవత్వాన్ని తట్టిలేపే సాహిత్యం ఆయనది. నాటక రచయితగా తన ప్రయాణాన్ని ప్రారంభించి సినీ రచయితగా స్థిరపడ్డారు. 1951లో దీక్ష సినిమా ద్వారా తన మొదటి సినీ గేయ రచనను మొదలుపెట్టి 4 దశాబ్దాలుగా మనస్సు, అనుబంధాలు, ప్రేమ, విరహం, స్నేహం, భక్తి గీతాలుగా 2 వేల పైచిలుకు పాటలు రాసిన ఘనత ఆత్రేయది' అంటూ పేర్కొన్నారు. మూగమనసులు సినిమాలోని 'నా పాట నీ నోట పలకాలి చిలుక', 'ముద్దబంతి పువ్వులో మూగకళ్ళ ఊసులో', 'నీ ముక్కు మీద కోపం ముఖానికే అందం', తొలికోడి కూసింది సినిమా లోని 'అందమైన లోకమని, రంగురంగు లుంటాయని', మరో చరిత్ర లోని 'ఏ తీగ పువ్వును ఏ కొమ్మ కాసెను', 'కలసి ఉం టే కలదు సుఖము', ప్రేమ తరంగాలు చిత్రంలో 'మనసు ఒక మందారం', ఇలా అత్యంత ప్రాచుర్యం పొందిన ఆత్ర ేయ కొన్ని సినీ గీతాలను ప్రస్తావిస్తూ, వాటిని పాటలు, విశ్లే షణ రూపంలో సాగిన శంకరరావు ప్రసంగం అందరినీ ఎం తగానో అలరించాయి.వర్తమాన రచయితలకు ఆత్రేయ గొ ప్ప స్ఫూర్తిగా అభివర్ణించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, తన ప్రకటనలో ఉపన్యాసకులు విస్తాలి శంకరరావును ప్రశంసించారు. శ్రీసిటీ ప్రాంతంలో ఆధ్యాత్మిక, సాహిత్య వికాసాన్ని పెంపొందించే లక్ష్యంతో శ్రీవాణి వేదిక ద్వారా ఈ తరహా మంచి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో చెన్నై వేదవిజ్ఞాన వేదిక సంస్థ కార్యదర్శి కందనూరి మధు ప్రసంగకులు ఆచార్య శంకరరావు గురించి పరిచయ వ్యాఖ్యానం చేశారు. శ్రీసిటీ పీఆర్వో పల్లేటి బాలాజీ సమన్వయ కర్తగా వ్యవహరించగా, శ్రీసిటీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సూళ్లూరుపేట, శ్రీహరికోట, శ్రీసిటీ పరిసర ప్రాంతాల నుంచి పలువురు పాల్గొన్నారు.












# పీఎం సూర్య ఘర్ ను సద్వినియోగం చేసుకోండి



ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం మే 10

సోలార్ పవర్ ద్వారా విద్యుత్ ఆదా అవుతుందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం కనిగిరి టిడిపి కార్యాలయంలో పీఎం సూర్య ఘర్ రూఫ్ టాప్ సోలార్ స్కీం పోస్టల్ ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ పథకము ద్వారా అధిక కరెంటు బిల్లు నుండి వినియోగదారులకు ఉపశయనం కలుగుతుందన్నారు.కనుక ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ నంబులు వెంకటేశ్వర్లు,టీడీపీ నాయకులు దొడ్డ వెంకట సుబ్బారెడ్డి,పిచ్చాల శ్రీనివాసుల రెడ్డి,ఆలూరి యలమంద,గుడిపాటి ఖాదర్ మాజీ కౌన్సిలర్ బుల్లా బాల బాబు తదితరులు పాల్గొన్నారు.

# తాగు నీటి కోసం అవస్థలు

వరదయ్య పాలెం స్వర్ణ సాగరం మే 10



వరదయ్యపాళెం మండలం,గోవర్ధనపురం గ్రామంలో గత నాలుగు రోజులుగా త్రాగు నీరు రావడం లేదు. గ్రామస్తులకి నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.కనుక స్థానిక ప్రజా ప్రతినిధులు, వరదయ్యపాళెం మండల పంచాయతీ సిబ్బంది ఈ యొక్క సమస్య పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# డాక్టరేట్ పట్టా పొందుకున్న కోలా సునీత



కనిగిరి స్వర్ణ సాగరం మే 10

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జంతుశాస్త్ర విభాగం నుంచి డాక్టరేట్ పట్టా పొందుకున్న కనిగిరి పట్టణానికి చెందిన కోలా సునీత. "పసిఫిక్ వైట్ ష్రింప్ (పీనస్ వెన్నమి) హేచరీస్ లో వాటి లార్వా ఫీడ్స్ మరియు బయోఫ్లాక్ టెక్నాలజీ యొక్క సమర్థత" మీద దాదాపు పది సంవత్సరాలు ప్రొఫెసర్ పి పద్మావతి గారి పర్యవేక్షణలో పరిశోధనలు చేశారు. వర్సిటీ రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ ఆచార్య పి సుధాకర్ కోలా సునీతకు పీ హెచ్ డి ప్రధానం చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సందర్భంగా వర్సిటీ రిజిస్టర్ ఆచార్య జి సింహాచలం, సైన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆచార్య వీరయ్య, డీన్ ఆఫ్ నాచురల్ సైన్సెస్ ఆచార్య వి ఉమామహేశ్వరరావు, డిపార్ట్మెంట్‌హెడ్ వి వెంకటరత్నమ్మ, జియాలజీ డిపార్ట్మెంట్ హెడ్ ఆచార్య రత్నాకర్ మరియు వివిధ విభాగాల ఆచార్యులు అభినందించారు. వీరి భర్త అయిన డాక్టర్ డార్విన్ కు గత సంవత్సరం డాక్టరేట్ పట్టా పొందుకున్నారు. కుటుంబంలో ఇరువురికి డాక్టరేట్ రావడంతో కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# "దువ్వూరు దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం వితరణ"



నిడి ముసిలి శ్రీ చెన్నకేశవ స్వామి నూతన విగ్రహ

ప్రతిష్ట కుంభాభిషేకంలో భాగంగా


ఇందుకూరుపేట స్వర్ణ సాగరం మే10

మండలంలోని నిడిముసిలి గ్రామంలో శనివారం స్థానిక శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం లో నూతన విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేకాలు వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక సర్పంచ్ దువ్వూరు పవనమ్మ మధుసూదన్ రెడ్డి దంపతులు భక్తుల సౌకర్యం కొరకు భారీ ఎత్తున అన్నదాన వితరణ జరిపారు. సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు. మొదటినుంచి దువ్వూరు పవనమ్మ మధుసూదన్ రెడ్డి దంపతులు గ్రామాల దళితవాడల్లో ఆలయాల నిర్మాణాలుఇతర సహాయ సహకారాలు పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తూ దైవ భక్తులుగా గుర్తింపబడ్డారు. గ్రామపంచాయతీ అభివృద్ధి పనులలో చురుకుగా పాల్గొంటూ అందుకు అనుగుణంగా దైవ కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దువ్వూరు దంపతులను స్థానిక భక్తులు గ్రామస్తులు అభినందిస్తున్నారు

# ముస్లింలకు పెద్దపీటగా వహిస్తా.. మాజీ సీఎం జగన్

మడకశిర స్వర్ణ సాగరం మే 10

మడకశిర నియోజకవర్గం నుండి సమన్వయకర్త ఈరలక్కప్ప వైకాపా కేంద్ర పార్టీ కేంద్రాలయం తాడేపల్లి నుండి వచ్చిన పిలుపుమేరకు నియోజకవర్గ వైకాపా పెద్దలతో కలిసి కేంద్ర పార్టీ కార్యాలయానికి చేరుకుని ప్రజా ప్రతినిధుల సమావేశంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ పార్టీ బలోపేతంపై మరియు పలు విషయాలను చర్చించినట్టు రాబోయే ఎన్నికల్లో తప్పకుండా వైకాపా జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేసినట్లు ఈరలక్కప్ప తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గానికి తప్పకుండా అభివృద్ధికి పాటు పడతానని యువకులకు మరియు నిరుద్యోగులకు గుర్తించి సముచిత స్థానం కల్పిస్తానని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముస్లిం నాయకులు జాబి ఉల్లా తో నియోజకవర్గము లో ఉన్నటువంటి ముస్లింలకు పెద్దపీటం వహిస్తానని జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు మరియు కార్యకర్తలకు అండగా ఉంటానని మాట ఇచ్చారు. మడకశిర నియోజకవర్గం నుండి ముస్లిం నాయకులు వాసిం బేగ్ గంగుల వాయి పాల్యం చాంద్ బాషా సీనియర్ నాయకులు సైపుల్లా తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం మే 10

ప్రభుత్వం అప్పగించిన డ్రైనేజీ కాలువలు పనులను నాణ్యత ప్రమాణాలు విధిగా పాటిస్తూ వేగవంతంగా నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.శనివారం కనిగిరి పట్టణంలోని 8వ వార్డు లోని అలీ మసీద్ లైన్ లో డ్రైనేజ్ కాలువలు నిర్మాణం చేపట్టే పనులను ఆయన పరిశీలించ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సహకారంతో కనిగిరి మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వ నిధులతో మంజూరై డ్రైనేజ్ కాలువలు నిర్మాణ పనులను తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయాలన్నారు. సాగునీటి కాలువలు,మురికి కాలువలు రోడ్ల మీదికి రాకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అప్పగించిన పనులను నిర్ణీత కాలం గడువులో పూర్తి చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ మస్తాన్ వలి మాలకొండయ్య పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాక స్వామివారి సేవలో ఏపీ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ చావలి సునీల్ కుమార్



స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏ ఈ ఓ రవీంద్రబాబు

కాణిపాకం మే 10 స్వర్ణ సాగరం

గణనాధుని సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ చావలి సునీల్ కుమార్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ చావలి సునీల్ కుమార్ , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

# స్వామివారి గో సంరక్షణ ట్రస్ట్ కు విరాళం



ఆలయ అధికారులకు విరాళం అందజేస్తున్న దాతలు

కాణిపాకం మే 10 స్వర్ణ సాగరం

గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ విరాళం 1,00,116 రూపాయలు, చెక్కు ను దాత కలవకుంట ప్రత్యోత్ , వారి కుటుంబ సభ్యులు చెన్నై వాస్తవ్యులు, ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేసిన సూపర్డెంట్ కోదండపాణి, డీ జే తదితరులు ఉన్నారు.

స్వర్ణసాగరం



# భారత రక్షణ దళాలకు సంఘీభావం...ప్రతిఒక్కరి కర్తవ్యం...

- దేశ రక్షణ నిధికి ఒక నెల జీతం విరాళం...
- మురళీనాయక్ చిత్రపటానికి ఘన నివాళులు...
- ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు





మడకశిర స్వర్ణ సాగరం మే 10

దాయాది దేశం పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో వీరోచితంగా పోరాడుతున్న భారత రక్షణ దళాలకు సంఘీభావం తెలపడం, భారతీయులుగా ప్రతి పౌరుని కర్తవ్యం అని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. కేంద్ర రక్షణ నిధికి తన వంతుగా ఒక నెల జీతాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. మడకశిరలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సర్కిల్ వరకు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగులతో కలిసి జాతీయ జెండాను చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన మురళీనాయక్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, సెల్యూట్ చేసిన అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.....ఆపరేషన్ సింధూర్ లో పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీనాయక్ అనంతపురం జిల్లాకు చందిన వ్యక్తి కావడం ఎంతో గర్వంగా ఉందని, దేశ రక్షణలో మా ప్రాంతానికి చెందిన వ్యక్తి ఉండడం ఈ ప్రాంతానికి గర్వకారణమని తెలిపారు. మురళీనాయక్ కుటుంబానికి ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలిచాయి. గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు అందరూ మురళీనాయక్ కుటుంబానికి అండగా నిలబడ్డారని తెలిపారు. రానున్న కాలంలో కేంద్ర బలగాలు చేసే యుద్ధానికి ప్రతి ఒక్కరూ అండగా, సంఘీభావంగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు



- 28మందికి రూ.10.92లక్షలు అందజేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

మడకశిర స్వర్ణ సాగరం మే 10

మడకశిర నియోజకవర్గంలోని 28 మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి రూ.10.92లక్షలను చెక్కుల రూపంలో స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి మడకశిరలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేదలను ఆదుకునే విషయంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా వెనకడుగు వేయడం లేదని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నెలకొన్ని ఆర్థిక అసమానతలను రూపుమాపడం కోసం, ఆర్థిక సమస్యలను పరిష్కరించడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓ కుటుంబానికి సాయం అందించిన జనసేన నాయకులు



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి వినూత కోట ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలం తొట్టంబేడు పంచాయతీ వీర మహిళ దుర్గ తన ఇంటి పక్కన నిస్సహాయ స్థితిలో ఉన్నటువంటి ఒక మహిళకి సహాయం చేయమని వినూత కోట కి విన్నవించుకున్నది. ఆమె సూచనలు మేరకు తొట్టంబేడు మండల ఇంచార్జి పేట చంద్రశేఖర్, మండల నాయకులు కలిసి ఒక నెలకు సరిపడే సరుకులు ఆమెకు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె సంతోషంతో వినూత కోట కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తొట్టంబేడు మండలం ఇంచార్జ్ పేట చంద్రశేఖర్ , పేట చిరంజీవి, లక్ష్మణ్, మనీ, చందు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు అదృశ్యం



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

పెద్ద సింగమాల గ్రామానికి చెందిన శ్యామలాదేవి వయసు 69 సంవత్సరాలు రెండు రోజుల క్రితం నుంచి ఆమె కనిపించడం లేదు. ఈమె గురించి ఎవరికైనా సమాచారం తెలిసిన యెడల శ్రీకాళహస్తి టూ టౌన్ సిఐ నాగార్జున రెడ్డి కి తెలియజేయగలరని కోరారు. సెల్ నెంబర్. 9440900008

## శ్రీముఖికి ముక్కంటి ప్రసాదాలు



స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

యాంకర్ శ్రీముఖి జన్మదినం సందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో తిరుపతి విమానాశ్రయంలో శ్రీముఖి ని రిజ్వాన్ తో పాటు అభిమానులు ఆమెను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమెకు శ్రీకాళహస్తీశ్వరాలయ స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు

## ముక్కంటిని దర్శించుకున్న మాడుగుల ఎమ్మెల్యే సత్యనారాయణమూర్తి



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి:

జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం విశాఖపట్టణం జిల్లా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధకారులు, టీడీపీ యువనాయకులు మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

ఈనెల 15వ తేదీ నుండి 18 వ తేదీ వరకు తిరుపతిలో జరిగే అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని శ్రీకాళహస్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో యువకులచే కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడుతూ...ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని రాష్ట్రాల యువతీ, యువకులు పాల్గొంటారని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం చేయడం తగదన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ శాఖలలో ఉన్నటువంటి ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇవే కాకుండా దేశంలో ఉన్నటువంటి యువతీ యువకులు విద్యార్థుల సమస్యలపై ఈ మహాసభలలో చర్చలు జరుగుతాయని దేశవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని రాష్ట్రాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు, ఏఐవైఎఫ్ రూరల్ నాయకులు మధు, ఉపేంద్ర, ధనుష్ సాయి ,మహేంద్ర, మహేష్, పులిమని, సుకుమార్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## వడ్లపూడి లో వాటర్ ట్యాంక్ పరిశీలించిన జనసేన నేత సురేష్ నాయుడు



మనుబోలు స్వర్ణ సాగరం మే 10

20సంవత్సరాల క్రితం మండలంలోని వడ్లమూడి గ్రామంలోనిర్మించిన వాటర్ ట్యాంకును సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బి సురేష్ నాయుడు పరిశీలించారు. వడ్లపూడి గ్రామపంచాయతీ పరిధిలో మంచినీళ్లు అందిస్తూ ఉన్న వాటర్ ట్యాంకు పిల్లర్లు , ట్యాంకు డ్యామేజ్ అయిపోవడంతో దానిని వాడకుండా ఆపేయడం జరిగింది . ఈ వాటర్ ట్యాంకు జనవాసాల మధ్యలో ఉన్నది . ఏ రోజైనా సరే తుఫాన్లు లాంటివి వచ్చినప్పుడు అది కూలిపోయే పరిస్థితి . ఏ సమయంలో అయినా సరే ఇది కూలిపోతే ప్రాణం నష్టం జరుగుతుంది కాబట్టి ముందస్తుగానే దానిని తొలగించాలని గ్రామస్తులు కోరడం జరిగింది ఇటీవల మంత్రాలయంలో ఓవర్ హెడ్ ట్యాంకు పాతది కూలిపోయి ప్రమాదం జరిగినటువంటి ఘటనలు కూడా మనం చూసాం విన్నాం .... అటువంటి ప్రమాదం జరగక ముందే ఈ శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ ని తొలగిస్తే మంచిదని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది. అందులో భాగంగా త్వరలోనే ఈ విషయాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన ఈ వాటర్ ప్లాంట్ ని తొలగిస్తామని హామీ ఇస్తున్నాం .

ఈ కార్యక్రమంలో కంటే సుధాకర్ , ఉప్పల నరసింహులు, బాబులు,శ్రీను, నరేష్, రవి, సుధా సురేష్ , వెంకటేష్ , వేణు, నాని తదితరులు పాల్గొన్నారు .

## హైవే టెన్షన్

హై వోల్టేజ్ విద్యుత్ తీగలతో పొంచి ఉన్న ప్రమాదం.

పెళ్లకూరు స్వర్ణసాగరం మే 10.





71 వ నెంబర్ జాతీయ రహదారి మార్గంలో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఇటీవల ప్రారంభించబడిన, ఇటీవల అభివృద్ధి చెందిన పుత్తలపట్టు%-%నాయుడుపేట జాతీయ రహదారి (NH71) పై పెన్నేపల్లి గ్రామం సమీపంలో, అతి తక్కువ ఎత్తులో ఉన్న హైటెన్షన్ విద్యుత్ వైర్లు తీవ్ర ప్రమాదాన్ని ముంచి వేయబోతున్నాయి. హైవే ఎత్తును ఇటీవల కొన్ని మీటర్లు మేరకు పెంచిన కారణంగా అంతకు ముందు నుంచే ఉన్న హైటెన్షన్ టవర్స్ ప్రస్తుతం రహదారి మీదుగా అత్యంత ప్రమాదకరంగా తక్కువ ఎత్తులో ఉన్నాయి. తద్వారా భారీ వాహనాలు వెళ్లే సమయంలో ప్రాణహాని లేదా ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉంది.ఈ పరిస్థితిని ఏపీ ట్రాన్స్మిషన్ కార్పొరేషన్, జాతీయ రహదారి ప్రాధికార సంస్థ అధికారులు గమనించకపోవడం గమనార్హం. ఎలక్ట్రికల్ ఇండక్షన్ లేదా నేరుగా వైర్లకు తాకడం వలన ప్రమాదకరమైన సంఘటనలు జరిగే అవకాశం ఉంది.విద్యుత్ భద్రతా ప్రమాణాల ప్రకారం, హైటెన్షన్ వైర్లు చాలా ఎత్తులో ఉండాలి. అయితే ప్రస్తుతం అక్కడి పరిస్థితి వాటికి విరుద్ధంగా ఉంది. తక్షణమే పరిశీలించి, సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోకపోతే, ఇది పెద్ద ప్రమాదానికి దారితీయొచ్చు. అధికారులు వెంటనే స్పందించి, అవసరమైన మార్గ సంస్కరణలు చేపట్టాలని కోరుతున్నారు.

## జాతరలో పూర్వపు అచారాన్ని కొనసాగించండి



శాంతిభద్రతలు పరిరక్షణకు చర్యలు తీసుకోండి

డీఎస్పీకి బీపీఅగ్రహారం వాసుల వినతి

స్వర్ణసాగరం - శ్రీకాళహస్తి:

పట్టణంలోని బీపీఅగ్రహారంలో ప్రతియేటా నిర్వహించే గంగమ్మ జాతరలో అనవాయితీగా కొనసాగే పూర్వపు అచారాలకు ఎటువంటి అటంకాలు లేకుండా చూడాలని డీఎస్పీ నరసింహమూర్తికి ఈ ప్రాంత వాసులు విన్నవించారు. ఆ మేరకు శనివారం డీఎస్పీని కలిసి రాతపూర్వకంగా వినతిపత్రం అందించారు. ఈ నెల 13, 14 తేదీలలో గంగమ్మ జాతర జరుగుతుందని తెలిపారు. పూర్వకాలం నుంచి కూడా కొనసాగుతూ వస్తున్న సాంప్రదాయాన్ని కొంత మంది అడ్డకోవాలనే ప్రయత్నం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో గంగ జాతరను నిర్వహణ కోసం అనవాయితీగా వస్తున్న అచారాలకు భంగం కలుగకుండా చూడాలని కోరారు. అలాగే జాతర సందర్భంగా ఎటువంటి వివాదాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని విన్నవించారు. ఆ మేరకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఎస్పీ వారికి తెలిపారు. గంగమ్మ కమిటీ సభ్యులు, పలువురు బీపీఅగ్రహారం వాసులు, యువత పాల్గొన్నారు.

## అక్రమ దారులకు హెచ్చరికలు జారీ చేసిన తహసిల్దార్




బైరెడ్డిపల్లి స్వర్ణసాగరం మే 10 :-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలో ఉన్న 25 రెవెన్యూ గ్రామలలో ప్రభుత్వ భూముల ఆక్రమణదారులకు హెచ్చరిక ప్రభుత్వ భూములు ఆక్రమణ చేయడం చట్టరీత్యా నేరం ఎవరైనా ప్రభుత్వ భూములు ఆక్రమణ చేయడానికి ప్రయత్నించినయోడల తహసీల్దార్ సమాచారం అందజేయాలనీ బైరెడ్డిపల్లి తహసీల్దార్ యం.యస్. ప్రసన్న కుమార్ పత్రిక ప్రకటన ద్వారా హెచ్చరికలు జారీ చేసియున్నారు.

# భారత సైన్యం కు సంఘీభావం,జయం చేకూరాలని ప్రత్యేక పూజలు.







**వరదయ్యపాలెం స్వర్ణ సాగరం మే 10**

శనివారం రాత్రి 07:30 గంటలకు వేంపల్ల గోవర్ధన్ ఆధ్వర్యంలో శ్రీనివాపురం(మిట్ట హరిజనవాడ ) నందు భారత సైన్యం కు సంఘీభావం తెలుపుతూ,ఎప్పుడు మంచి పని తలపెట్టినా జయం కూరాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఐతే శనివారం సాయంత్రం 05:00 గంటల నుండి యుద్ధం విరమించడం,లేదా కొనసాగించడంపై భారత ప్రభుత్వం తీసుకునే నిర్ణయంకు తమ మద్దతు ఉంటుందని అన్నారు.ప్రతి శనివారం జరిపే భజనలు, ఉభయాలు అధ్యాత్మికకు ప్రతీకలుగానిలుస్తుం ది.ఉభయ ుదారులు కాకి సుబ్రహ్మణ్యం -మంజులమ్మ గా పూజలు నిర్వహించి భక్తులకు తీర్ద ప్రసాదాలు పంచి పెట్టారు.గోవర్ధన్ ఆధ్వర్యంలో చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఢిల్లీ ప్రకాష్,గుత్తి త్యాగరాజు,చెరివి చిన్నియ్య, ఉ.చిన్నయ్య, కే వెంకటయ్య, నాగేష్, విజయ్,చక్రి, హేమభూషణం, పవన్, చందు,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# సామూచెను మిట్ట చెక్ పోస్టులో సి సి కెమరాలు ఏర్పాటు







**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 10**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాముచెను మిట్ట తమిళనాడు భాడర్ వద్ద గల బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెక్ పోస్టు నందు చిత్తూరు జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు సీసీ కెమరాలు, భారీ కేడ్లు ఏర్పాటు చేసినట్లు బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ నేరాలు నియంత్రిచెందుకు ఈ భాడర్ చెక్ పోస్టు నందు సీసీ కేమరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు

# ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేస్తున్న ప్రభుత్వ వైద్యుని పై చర్యలు తీసుకోవాలి రవికుమార్



డిఎంహెచ్వో కు వినతి పత్రం అందజేసిన పడిదల రవికుమార్ మాదిగ

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా మే / 10**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేస్తున్న ప్రభుత్వ వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో డీఎంహెచ్ఓ కోటాచలం కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మే ఒకటో తారీఖున ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయనని డిఎంహెచ్వో కోటా చలానికి లెటర్ ఇచ్చారని కానీ రిజైన్ లెటర్ ను తుంగలో తొక్కి ఓఆసుపత్రిలో వైద్య చేస్తున్నాడని ఆరోపించారు.వైద్యం కోసం ఓ పేషెంట్లు తీసుకెళ్లగా నిబంధనలను విస్మరించి వైద్యం చేస్తున్నాడని ఇదేంటని ప్రశ్నించిన మాపై దురుసుగా ప్రవర్తించి కులం పేరుతో దూషించారని తెలిపారు. ఇటు అధికారులను మోసం చేస్తూ వైద్యం చేస్తున్నాడని మండిపడ్డారు.ఇటీవల తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు ఐఎంఏ సభ్యులు నకిలీ డాక్టర్ల నకిలీ రేడియో లిస్టు పై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిన పట్టించుకోకుండా వైద్యం చేయడం సరికాదన్నారు.నిబంధనలు పాటించకుండా వైద్యం చేస్తున్న ప్రభుత్వ వైద్యాధికారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్కు ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ వైద్యాధికారిపై చర్యలు తీసుకోకుంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.వినతి పత్రం అందించిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు సూర్యాపేట మండల అధ్యక్షుడు చింత సైదులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య సాయి శ్రవణ్ పాల్గొన్నారు.

# నాటు సారా గంజాయి మరియు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం

**ఏర్పేడు స్వర్ణ సాగరం:-**



అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ చిత్తూరు వారి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారు సిబ్బంది ఎర్పేడు మండలం బత్తినయ్య కాలనీ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం, గ్రామమునందు అక్రమ నాటుసారాయి తయారీ విధానాన్ని మరియు నాటుసారా సేవించువారిని పూర్తిగా నిర్మూలించే దిశగా అడుగులు వేయుటకు ఈ కార్యక్రమాలను చేయడం జరిగినది. గ్రామమునందు గ్రామాధికారులు మరియు ఎక్సైజ్ అధికారులు గ్రామస్తులకు అటువంటి అక్రమ నాటుసారాయి గురించి వాటి దుష్ప్రభావాలగురించి తెలియజేసి తయారీదారులను మరియు సేవించువారిని పూర్తిగా మాన్పించుటకు ఈ కార్యక్రమం నందు పాల్గొన్నవారు వాసుదేవ చౌదరి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి, లావణ్య ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ శ్రీకాళహస్తి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాళహస్తి మరియు సిబ్బంది ,సచివాలయ సిబ్బంది, వీఆర్వో, స్కూల్ హెడ్ మాస్టర్,సర్పంచ్, ఫారెస్ట్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది.

# రాయిపేడు అంగన్వాడి కేంద్రంలో ఘనంగా తల్లి దినోత్సవ వేడుకలు





**స్వర్ణ సాగరం కె వి బి పురం:**

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధికి సంబంధించి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శోభారాణి ఆదేశంతో కేవీబీ పురం మండలంలోని రాయిపేడు అంగన్వాడి కేంద్రంలో తల్లి దినోత్సవ వేడుకలు శనివారం పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు కల్పలత, సుమతి లో ఘనంగా నిర్వహించారు. తల్లి దినోత్సవం వేడుకల్లో పిల్లలు తల్లులకు వందనం చేయడం, అదేవిధంగా తల్లులు పిల్లలపై చూపే ప్రేమకు గుర్తుగా ఆ చిన్నారులు పాటల పాడడం పలువురిని ఆకర్షించింది. తల్లి బిడ్డ అనుబంధాన్ని తల్లి దినోత్సవం వేడుకల్లో పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు కల్పలత సుమతి లు ఈ కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో తల్లి బిడ్డలను ఒకచోట చేర్చి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడంతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. అదేవిధంగా చిన్నారుల ఆరోగ్య అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించే తల్లులకు ఘన సన్మాన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టు నిర్వహించింది. దీంతో చిన్నారుల తల్లులు పులకించిపోయారు. స్థానికంగా ఉన్న నేతలు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని అంగన్వాడి కేంద్రంలో ఇలాంటి కార్యక్రమం జరగడం సంతోషమని ఆనందం వ్యక్తపరిచారు. అదే విధంగా చిన్నారులు వారి తల్లుల బొమ్మలను గీసే కార్యక్రమం సైతం ఏర్పాటు చేశారు. తల్లి దినోత్సవం రాయిపేడు అంగన్వాడి కేంద్రంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు కల్పలత సుమతి లు మాట్లాడుతూ తల్లి దినోత్సవం డైరెక్టరేట్ ఆదేశంతో జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించుటకు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో కేవీబీ పురం మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో తల్లి దినోత్సవాన్ని పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శోభారాణి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# ఉరుసు మహోత్సవంలో పాల్గొన్న మండల అధ్యక్షుడు





**స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి మే 10:-**

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి ఎంపీడీవో ఆఫీస్ దగ్గర హజరత్ బిస్మిల్లా షా ఖాదరి 60వ ఉరుసు మహోత్సవంలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి ఎమ్ రాధా కిషోర్ గౌడ్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కొలిదిబ్బ గిరిజన కాలనీలో అగ్నిప్రమాదం



## పరామర్శించిన సిపిఎం నేతలు

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మే10**

మండలం లోని పేదూరు గ్రామం కొలిదిబ్బ గిరిజన సంఘంలో శుక్రవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది ఏం బేటి రవి సుమతి కుటుంబం కొలి దెబ్బ గిరిజన సంఘంలో నాలుగు పాడి గేదెలు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు వాళ్ళు ఇటీవల వరి కోతలు అనంతరం 10 ఎకరాల గడ్డి కొనుగోలు చేసి ట్రాక్టర్ పెట్టి మోపులు కట్టించి కూలీలను పెట్టి గడ్డివాముగా నిర్మించుకొని పశువులకి వేసి జీవనం సాగిస్తున్నారు అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగి గడ్డి వామి కాలి బూడిదయింది గ్రామస్తులంతా వచ్చి గడ్డివామని ఇళ్ల పక్కకి మంటలు వ్యాపించ కుండా నీటితో ఆర్పి జాగ్రత్తలు తీసుకోబట్టి పెద్ద ప్రమాదం తప్పింది ఈ ప్రమాదంలో సుమారు 50,000 రూపాయలు నష్టం వాటిల్లిందని రవి సుమతి దంపతులు తెలియజేశారు వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మారుబోయిన రాజ మోచర్ల రాదయ్య శేఖర్ తదితరులు వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# మాజీ జడ్పీచైర్మన్ కుమార్ రాజా ను కలిసిన మండల మైనారిటి చైర్మన్ షాకీర్

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 10**



బంగారుపాళ్యం మండల వైఎస్సాఆర్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు గా నియమితులైన ఎస్ కే షాకీర్ శనివారం చిత్తూరు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ఎం బి కుమార్ రాజను అయన స్వగృహం బంగారుపాళ్యం నందు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు ఈ సందర్భంగా ఎస్ కే షాకీర్ మాట్లాడుతూ తనను మండల మైనారిటి సెల్ అధ్యక్షులు గా నియమించినందుకు మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు.ఈకార్యక్రమం లోఎం బి దిలీప్, తగ్గువారిపల్లి ఎంపీటీసీ హేమచంద్ర, జిల్లా వైకాపా ఎగ్జిక్యూటివ్ నెంబర్ రఘుపతి రాజు,మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా, కాపు నాయకుడు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

# 12న సేవ్ అర్డిటి ప్రజాసంఘాల జేఏసీ ర్యాలికి పిలుపు

**మడకశిర స్వర్ణ సాగరం మే 10**

కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛంద సేవా సంస్థలకు విదేశీ నిధులను నిలుపుదల చేస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల లక్షలాది మంది నిరుపేద కుటుంబాలు విధిన పడినట్లేనని ఈ దుర్మార్గపు చర్యను వ్యతిరేకిస్తూ 12/05/2025 న మడకశిర పట్టణంలోని డాక్టర్ బి అర్ అంబేడ్కర్ విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి మడకశిర తహసీల్దార్ గారికి వినతి పత్రం అందచేయుటకు ప్రజా సంఘాల జేఏసీ పిలుపు నివ్వడం జరిగింది కార్యక్రమంలో పాల్గొననున్న ప్రజా సంఘాల వివరాలు దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు,నాయకులు ఎం ఎస్ రఘునాథ్,ఏ నారాయణప్ప, కిట్టి,ఎం మల్లికార్జున్,జానకి రామ్, బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు అడ్వకేట్ శివ రామకృష్ణ, నాగార్జున, ఏ కెంచప్ప,లోకేష్, భీమరాజు,మంజునాథ్,తిప్పేహనుమంతుగోళ్ళపురం రామంజి,రామప్ప మెంబర్,మెలవాయి రవి,హనుమంతు,బాబన్న, నరసింహులు,యోగానంద,ఆంధ్ర ప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరా ట సమితి ముఖ్య నాయకులు ఎం శ్రీనివాస్,టీ అర్ అంజి,ఉగ్రప్ప,కాంతరాజ,గోవిందప్ప,డి హనుమంతరాయ,ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ స్టూడెంట్ యూనియన్ నాయకులు ఉమేష్ నాయక్,అవినాష్ , స్టూడెంట్ పెడరేషన్ ఆఫ్ ఇండియా నాయకులు వీరేష్,బంజార సేవా సంఘం అధ్యక్షుడు బాబు నాయక్,మరియు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మడకశిర ఇంచార్జీ అర్ జీ పవిత్ర, సి పి ఎం నాయకులు రామంజీనేయులు, కే వి పి ఎస్ నాయకుడు యోగానంద, ముస్లిం ఐక్య వేదిక నాయకులు వశిం, జభి, తదితరులు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టినాము రాయలసీమలో సామాన్యుడు నిత్యం చెసే యుద్ధం కరువు తో.అది సృష్టించే ఆకలితో, దాహార్తితో.వేధించే అనారోగ్యంతో,ఈ కరువుతో యుద్ధం చేసి కులాలకు మతాలకు అతీతంగా బడుగు జీవుల బతుకులు బాగుకోసం నిత్యం పోరాడిన %=ఙ% సంస్థ ఉనికే ప్రశ్నార్ధకం అవుతున్న సంక్లిష్ట సమయం ఇది. మద్దతు గా మనమంతా నినదించాల్సి న సమయం.%హూఎజు =ఙ% ఇట్టి కార్యక్రమానికి నియోజక వర్గంలో ఉన్న ముఖ్య నాయకులు,వివిధ స్వచ్ఛంద సేవ సంస్థలు, అభివృద్ధిని ఆకాంక్షించే యువత,మరి ముఖ్యంగా ఆర్డిటి సంస్థ ద్వారా లబ్ది పొందిన కుటుంబాల వారు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మనవి చేసుకుంటున్నాము సామాజిక ఉద్యమ నమస్కారములతో ఎం ఆర్ హనుమంతు వ్యవస్థాపక అధ్యక్షుడు దళిత హక్కుల పరిరక్షణ సమితి.9989045318.

# ఉరుసు ఉత్సవానికి ఎమ్మెల్యే అమర్నాథ్ కి ఆహ్వానం



**స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి మే 10:-**

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లిలోని హజరత్ బిస్మిల్లా షాఖాదరి 60వ ఉరుసు మహోత్సవానికి రావాలంటూ నిర్వాహకులు శనివారం ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డిని కలిసి ఆహ్వానించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు.

## వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్స్ విభాగం అధ్యక్షులు ఆవుల కృష్ణారెడ్డి



కనిగిరి స్వర్ణ సాగరం మే 10

కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ జన్మదిన వేడుకలు సందర్భంగా కనిగిరి వైసీపీ కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గ డాక్టర్స్ విభాగ అధ్యక్షుడు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆవులు కృష్ణారెడ్డి వైయస్సార్ పార్టీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్ తో కలిసి దుశాలువాతో పూల మాలలతో సత్కరించి మెమోరాండమ్ అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దద్దాల నారాయణ యాదవ్ రాబోయే దినాలల్లో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. దద్దాల నారాయణ యాదవ్ భవిష్యత్లో ఉన్నత రాజకీయ స్థాయికి చేరుకొని కనిగిరి నియోజకవర్గం వర్గ ప్రజలకు సేవలు అందించ్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ రాష్ట్ర ఎస్సి సెల్ కార్య దర్శి కటికల వెంకట రత్నం జడ్పీటీసీ కస్తూరి రెడ్డి వైసీపీ శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 50%సబ్సిడీతో పశువుల దాణ పంపిణీ






ఏర్పేడు స్వర్ణసాగరం :-

ఏర్పేడు మండలంలోని పశు వైద్య కేంద్రాలు ఏర్పేడు మండలం పాప నాయుడుపేట పరిధిలోని రైతులకు 50% సబ్సిడీతో పశువుల దాణ పంపిణీ జరిగింది.50కేజీల బ్యాగ్ పూర్తి ధర రూ. 1110/- కాక 50 శాతం రాయితీతో రైతు వాటా రూ 555/- తో ఎస్సీ ఎస్టీ బిపిఎల్ రైతులకు అందించడం జరిగింది అని ఏర్పేడు పశువైద్యాధికారి డాక్టర్ శిల్పారెడ్డి మరియు డాక్టర్ కృష్ణమోహన్ తెలిపారు. మండలానికి 500 బ్యాగులు వచ్చినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు పేరం ధనంజయ నాయుడు, నాగరాజు నాయుడు, రెడ్డివారి గురువారెడ్డి,పొన్నారావు, కృష్ణవేణి,బాల గురునాథం, సుబ్రహ్మణ్యం,కేసనేని సుబ్రహ్మణ్యం రవినాయుడు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పశు వైద్య కేంద్రాలు ఏర్పేడు పల్లం, ఎండి పుత్తూరు, మరియు పాపా నాయుడు పేట, రైతులకు ఈ పశువుదాణ న్ని పొందవచ్చని తెలిపారు.

## కిషోరి వికాసం పై అవగాహన సదస్సు






ఏర్పేడు స్వర్ణ సాగరం మే 10:-

ఏర్పేడు మండలం రావిళ్ళ వారి కండ్రిగ మరియు ఎండి పుత్తూరు సచివాలయ పరిధిలో ఉన్న అంగన్వాడీలలో కిషోర్ వికాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీదేవి గారు మాట్లాడుతూ కిషోర్ బాలికలకు యుక్త వయసులో వచ్చే మార్పుల గురించి, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి యుక్త వయసు బాలికలు మంచి ఐరన్ కంటెంట్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ప్రగతి సంస్థ సామాజిక కార్యకర్త సుమలత మాట్లాడుతూ బాల్య వివాహాల గురించి బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి ఫోక్సో యాక్ట్ గురించి తెలియజేయడం జరిగింది ఈ సమావేశంలో అంగన్వాడీ టీచర్లు అంకమ్మ, విమలాకుమారి, విజయ కమలమ్మ, పద్మిని, ఆశా వర్కర్లు హెల్త్ సూపర్డెంట్ సుబ్రహ్మణ్యం గారు, ఏఎన్ఎం ధనలక్ష్మి గారు, ఎమ్మెస్ కి ఇంద్రాణి గారు, హాజరవ్వడం జరిగింది

## సానికొమ్ము వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న



### మాజీ శాసనసభ్యులు బుర్ర మధు సూధన్ యాదవ్

కనిగిరి స్వర్ణ సాగరం మే 10

కనిగిరి పట్టణంలోని దొరువు బజార్ లోని గోనుగుంట వారి కళ్యాణ మండపంలో శనివారం సానికొమ్ము వారి వివాహ రిసెప్షన్ వేడుకలో కనిగిరి మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి బుర్ర మధు సూదన్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించ్చారు.ఈ కార్యక్రమంలో రంగనాయకులు రెడ్డి,లాయర్ సుబ్రహ్మణ్యం, కనిగిరి ఎంపీపీ దంత్తులూరి ప్రకాశం, హనుమంతునిపాడు మాజీ ఎంపీపీ గాయం బాలరామి రెడ్డి కేటిఆర్ స్కూల్ అధినేత కుందూరు తిరుపతి రెడ్డి పాడు ఎంపీపీ గాయం సావిత్రి కౌన్సిలర్ దేవకీ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి పట్టణంలోని వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బుర్ర మధు సూదన్ యాదవ్



కనిగిరి స్వర్ణ సాగరం మే 10

కనిగిరి పట్టణంలోని ఇందిరా కాలనీలో ఎలికా వారి మరియు కనకపట్నంలోని ఆదిమూల వారి వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి శ్రీ బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని వధు వరులను ఆశీర్వాదించ్చారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ హరిబాబు స్థానిక వైసీపీ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీస్సులు అందించిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్



ఐరాల మే 10 స్వర్ణ సాగరం

తెలుగుదేశం పార్టీ (టిడిపి) రాష్ట్ర కార్యదర్శి కోటిపాటి జనార్ధన్ రావు కుమార్తే లక్ష్మీశ్రీ వివాహ వేడుకలకు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ హాజరయ్యారు. శనివారం రాత్రి మంగళగిరిలో గల సీ.కే. కన్వెన్షన్ లో జరిగిన లక్ష్మీశ్రీ మరియు వెంకట సాయి సునీల్ ల వివాహ వేడుకలకు హాజరైన ఆయన నూతన వధూవరులను ఆశీర్వాదం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిండు నూరేళ్ళ పాటు సుఖఃసంతోషాలతో, పిల్ల పాపలతో కలకాలం జీవించాలని నిండు మనస్సుతో దీవించడం జరిగింది. అనంతరం నూతన వధూవరులకు కాణిపాకం విఘ్నేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు ఘనంగా స్వాగతము పలికిన వైసీపీ నియోజకవర్గం అంగన్వాడి వింగ్ అధ్యక్షురాలు నాగమణి



కనిగిరి స్వర్ణ సాగరం మే 10

కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ జన్మదిన వేడుకలకు కనిగిరి వైసీపీ కార్యాలయంకు విచ్చేసిన యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ను కనిగిరి వైసీపీ నియోజకవర్గం అంగన్వాడీ వింగ్ అధ్యక్షురాలు అయిమెల్ల నాగమణి వైసీపీ మహిళలు ఘనంగా పుష్పగుత్యంతో శాలువాతో సత్కారించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో షైక్ షకీలా బేగం భారతి వైసీపీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరిలో రోడ్డు ప్రమాదం వ్యక్తి స్పాట్ మృతి చెందారు



కనిగిరి స్వర్ణసాగరం మే 10

కనిగిరి పొగాకు వేలం కేంద్రం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కనిగిరి మండలం పట్టాభిరామపురం గ్రామానికి చెందిన పోలయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.ఒంగోలు నుండి వస్తున్న కారు కనిగిరి వైపు వెళ్తున్న బైక్ ఢీకొనటంతో ఈ దుర్ఘటన జరిగిందని స్థానికులు తెలిపారు.తీవ్రంగా గాయపడిన హనోక్ ను ఒంగోలుకు తరలించారు.ఈ సంఘటనలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేయడమైనది.

# లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన విద్యార్థులకు చిత్తూరు ఎమ్మెల్యే అభినందనలు.





బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 10

బంగారుపాళ్యం మండల పరిధిలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పునీత్ సాయి, హేమ, లహరి ,రేవతి మరియు ఆ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు హెచ్ .అరుణ శివప్రసాద్ ఇటీవల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించారు. వీరు మర్యాదపూర్వకంగా ఈరోజు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ను కలిశారు. ఎమ్మెల్యే విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను అభినందిస్తూ దుస్సాలవతో అందరినీ సత్కరించారు. అనంతరం విద్యార్థులను అభినందించి గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలోని నలుగురి విద్యార్థులకు రికార్డు రావడం గర్వకారణమని దీనిని మన విద్యాశాఖ మంత్రి ప్రోత్సహించడం అభినందించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తులో వీరికి విద్య కోసం ఎటువంటి సహాయం చేయడానికి అయినా సిద్ధమని వారు ఉన్నతంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం జిల్లా అధ్యక్షులు చంద్రమ నాయుడు ,మహిళా విభాగం అధ్యక్షురాలు పాపుదేసి జయంతి పాల్గొన్నారు.



# తెరపైకి వెంకటేశ్, త్రివిక్రమ్ కాంబో!

ఇటీవల 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్నాడు నటుడు విక్టరీ వెంకటేశ్. ఈ చిత్రం దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి వెంకీ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా అనంతరం తన తదుపరి సినిమా విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు వెంకీ. ఇప్పటికే పలు కథలు విన్న ఆయన, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో కలిసి పనిచేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. చాలా కాలంగా ఈ ప్రాజెక్ట్ గురించి చర్చలు జరుగుతుండగా, తాజాగా ఇది ఖరారైనట్లు సమాచారం. ప్రస్తుతం దర్శకుడు త్రివిక్రమ్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారు. ఇటీవలే వెంకటేశ్‌తో కలిసి కథా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అన్నీ అనుకున్న ప్రకారం జరిగితే, ఈ ప్రాజెక్ట్ ఈ ఏడాది చివరిలో సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ప్రముఖ నిర్మాత ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించనున్నట్లు సమాచారం. అయితే, ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వెంకటేశ్ మరియు త్రివిక్రమ్ కలయికలో వస్తున్న తొలి సినిమా కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వెంకటేశ్ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి సూపర్ హిట్ చిత్రాలకు త్రివిక్రమ్ రచయితగా పనిచేశారు. ఈ చిత్రాలకు ప్రేక్షకుల నుండి విశేషమైన ఆదరణ లభించింది. దీంతో, వీరిద్దరి కాంబోలో రాబోయే సినిమా కూడా అదే తరహాలో ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. వింటేజ్ వెంకటేశ్‌ను మళ్లీ చూడబోతున్నామంటూ వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# 'బద్మాషులు' వచ్చేస్తున్నారు

మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'బద్మాషులు'. శంకర్ చేగూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని తార స్టోరీ టెల్లర్స్ బ్యానర్‌పై బి. బాలకృష్ణ, సి. రామ శంకర్ నిర్మించారు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బద్మాషులు చిత్రం జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది. దీపా ఆర్ట్స్ ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ మరియు టీజర్‌కు ప్రేక్షకుల నుండి సానుకూల స్పందన లభించింది. గ్రామీణ నేపథ్యంలో సహజమైన హాస్యంతో, ఆకట్టుకునే కథనంతో రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించనుంది. దర్శకుడు శంకర్ చేగూరి రిఫ్రెషింగ్ టేకింగ్‌తో, రెండు గంటల పాటు నవ్వులు పూయించేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. పాత్రలు సహజంగా, స్థానికతను ప్రతిబింబిస్తూ ప్రేక్షకులకు 'మన ఊరి కథ' అనే భావనను కలిగించనున్నాయి.



# భారత్-పాక్ సరిహద్దు ఉద్రిక్తతపై జాన్వీ కపూర్ ఆందోళన..


భారత్–పాకిస్థాన్ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆమె స్పందిస్తూ.. వార్తా ఛానెళ్లు, సామాజిక మాధ్యమాల్లో చోటు చేసుకున్న సరిహద్దు ఘటనల దృశ్యాలు సినిమా సన్నివేశాలను తలపించాయని, ఇటువంటి పరిస్థితులను తాను జీవితంలో చూస్తానని ఊహించలేదని జాన్వీ తెలిపారు. సరిహద్దుల్లో నెలకొన్న గందరగోళం తనను తీవ్ర కలవరానికి గురిచేసిందని ఆమె పేర్కొన్నారు. "ఇన్నాళ్లూ విదేశాల్లో ఇలాంటి దాడులు జరిగినప్పుడు శాంతి కోసం కోరుకున్నాం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మన తలుపు వద్దకు చేరింది," అని జాన్వీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘర్షణకు దారితీసిన ఆగ్రహం, నొప్పి తనకు అర్థమవుతున్నాయని, అయితే ఇరువైపులా అమాయక ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లడం తనను భయానికి గురిచేస్తోందని ఆమె అన్నారు. ఏ కారణంతోనైనా అమాయకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దారుణమని జాన్వీ అభిప్రాయపడ్డారు. "ఇది భారతీయ స్వభావానికి విరుద్ధం. మనం ఎప్పుడూ దురాక్రమణదారులం కాదు. ఇతరుల భూభాగంలోకి చొరబడటం, మనల్ని ఆహ్వానించని వారిపై మన అభిప్రాయాలను రుద్దటం మన సంప్రదాయం కాదు," అని ఆమె స్పష్టం చేశారు. దశాబ్దాలుగా పిరికి దాడులను ఎదుర్కొన్న భారత్, ఇప్పుడు గట్టిగా తిరిగి కొట్టిందని, ఇకపై సహనం చూపేది లేదని స్పష్టమైన సందేశం ఇచ్చిందని జాన్వీ అన్నారు.



# శ్రీవిష్ణు 'సింగిల్'కి రికార్డు ఓపెనింగ్స్

## తొలి రోజు కలెక్షన్స్ ఎంతంటే?

శ్రీవిష్ణు ఖాతాలో మరో హిట్ పడింది. ఆయన నటించిన తాజా చిత్రం 'చసింగిల్' ఈ శుక్రవారం(మే 9) ప్రేక్షకుల ముందుకు వచ్చి.. హిట్ టాక్‌ని సంపాదించుకుంది. శ్రీవిష్ణు వన్‌లైన్ పంచ్‌లు, వెన్నెల కిశోర్ కామెడీ టైమింగ్ అదిరిపోయిందంటూ సినిమా చూసిన ప్రేక్షకులు చెబుతున్నారు. ఫస్ట్ షో నుంచే హిట్ టాక్ రావడంతో తొలిరోజు భారీ కలెక్షన్లనే రాబట్టింది. మొదటి రోజు ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా రూ.4.15 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా వెల్లడించింది. బుక్‌మై షోలో 24 గంటల్లోనే 50.71 వేల టికెట్లు బుక్ అయ్యాయి. హిట్ టాక్ రావడంతో రెండో రోజు కూడా భారీగానే బుకింగ్స్ జరిగాయి. సినిమాకు వచ్చిన టాక్‌ని బట్టి చూస్తే..వీకెండ్‌లో కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని సినీ పండితులు అంచనా వేస్తున్నారు. కాగా, ఈ సినిమాకు వచ్చిన లాభాల్లో కొంతభాగం భారత సైనికులకు విరాళంగా ఇస్తామని నిర్మాత అల్లు అరవింద్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇక సినిమా విషయానికొస్తే.. ఈ ట్రయాంగిల్ లవ్‌స్టోరీలో శ్రీవిష్ణుకి జోడీగా కేతికా శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించగా, వెన్నెల కిశోర్ కీలక పాత్ర పోషించారు. అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు.




# ఆపరేషన్ సిందూర్ సినిమా టైటిల్.. క్షమాపణలు కోరిన దర్శకుడు

పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు చనిపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో దాదాపు వంద మంది ఉగ్రవాదులని మట్టుబెట్టారు. అయితే ఎంతో పవిత్రమైన సిందూరం దూరం చూసిన వారిని వేటాడే మిషన్‌కి "ఆపరేషన్ సిందూర్" అని పెట్టడమే సరైందని ప్రధాని నరేంద్ర మోదీనే సూచించినట్లు తెలుస్తోంది. మన అక్కాచెల్లెమ్మల నుదుటిన సిందూరం తుడిచేసిన ఉగ్రవాదుల గడ్డపై రక్త సిందూరం పారించేందుకే ఈ పేరు పెట్టారు. అయితే దీనికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ పేరుతో సినిమాలు చేసేందుకు బాలీవుడ్ నిర్మాతలు పోటీ పడ్డారు. ఆ టైటిల్ కోసం ఏకంగా 15 స్టూడియోల మధ్య యుద్ధం జరుగున్నట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆపరేషన్ సిందూర్ పేరు దేశవ్యాప్తంగా భావోద్వేగాన్ని రేకెత్తించగా, సినిమా నిర్మాతలు దీనిని వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. టైటిల్ కోసం పలు నిర్మాణసంస్థలు పోటీ పడుతున్న సమయంలో ఆపరేషన్ సిందూర్ టైటిల్ తో మూవీ అనౌన్స్మెంట్ వచ్చేసింది. అందుకు సంబంధించిన పవర్ ఫుల్ పోస్టర్ నెట్టింట వైరల్‌గా మారింది. ఉత్తమ్ నితిన్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను నిక్కీ విక్కీ భగ్నానీ ఫిల్మ్స్ బ్యానర్ నిర్మిస్తోంది. పోస్టర్ లో ఓ మహిళను చూపించారు. సైనిక యూనిఫామ్ వేసుకుని.. రైఫిల్ పట్టుకుని.. నుదుటున సింధూరం పెట్టుకుని ఆమె కనిపించారు. బ్యాక్ గ్రౌండ్ లో ఫైటర్ జెట్స్ తో పాటు యుద్ధభూమిని కళ్లకు కట్టినట్లు చూపించారు. అయితే యుద్ధ వాతావరణం సమయంలో టైటిల్, పోస్టర్ రివీల్ చేయడంతో కొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చిత్ర దర్శకుడు ఉత్తమ్ మహేశ్వరి క్షమాపణలు తెలియజేశాడు.

